# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 30-04-2016**

గోదావరి, కృష్ణ జలాలతో తెలంగాణ నేలంత చిత్తడిగా మారి, ఎర్రని నేలల్లో ఎర్రలు తిరిగి కదలాడి బంగారు పంటలు పండాలని ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు ఆకాంక్షించారు. ఎంతటి ఖర్చుకైనా వెనకాడకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, బొట్టు బొట్టు ఒడిసిపట్టి సాగునీటిని అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని పునరుద్ఘాటించారు. శనివారం అధికారిక నివాసంలో సాగునీటి పారుదల శాఖ సలహాదారు విద్యాసాగర్ రావు, రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్ వెంకట రమణారావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రాణహిత ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీర్ బి. హరిరాం, ఎస్.ఈ గోవిందరావు తదితరులతో కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు గోదావరి జలాల తరలింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల లోని రిజర్వాయర్లకు కొమురెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్టునుంచి నీటిని తీసుకునే విషయం పరిపూర్ణంగా అధ్యయనం చేయాలని అధికారులను సి.ఎం నిర్ణయించారు.

మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఉండగానే లిఫ్ట్ ల ద్వారా గోదావరి జలాలను తోడుకోవాలని సీఎం నిర్ణయించారు. ఎల్లంపల్లి రిజర్వాయర్ చేరుకున్న జలాలు అక్కడి నుంచి మిడ్ మానేర్ తర్వాత అనంతగిరికి, ఇమాంబాద్ కు అక్కడి నుంచి కొమురెల్లి మల్లన్న సాగర్ వరకు లిఫ్ట్ ల ద్వారా నీటిని పంపిణీ చేయనున్నారు. మల్లన్న సాగర్ నుంచి కుడెల్లి వాగు ద్వారా అప్పర్ మానేరు డ్యాం వరకు గ్రావీటి ద్వారా నీటిని తరలించనున్నారు. అక్కడి నుంచి సర్వే అనంతరం లిఫ్ట్ ద్వారా కామారెడ్డి నియోజకవర్గంలోని మూడు రిజర్వాయర్లను నింపనున్నారు. సర్వే అనంతరం ఖాయం చేసిన రిజర్వాయర్ నుంచి ఎల్లారెడ్డి నియోజవర్గంలోని కాటేవాడి డ్యాం, గుజ్జుల్ డ్యాం, మోతే రిజర్వాయర్, అమర్లబండ రిజర్వాయర్లకు లిఫ్ట్ ద్వారా

నీటిని తరలించనున్నారు. నల్లగొండ జిల్లా ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లోని గందమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించనున్నారు. అప్పర్ మానేరు నుంచి కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు నీటి తరలింపు కోసం లిఫ్టులు, కాలువల నిర్మాణాలకు సంబంధించిన సర్వేను సత్వరమే చేపట్టి యుద్ధప్రతిపాదికన పూర్తిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

కాగా ఈ రిజర్వాయర్ల ద్వారా ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లోని దాదాపు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.

**సిపిఆర్ఓ టు సిఎం**